నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం | సెప్టెంబర్ 24, 2023 | www.navatelangana.com

వినాయక చవితిలో మతసామరస్యం

• అన్నదానం చేసిన ముస్లిం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్దకొడప్ గల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఫొటోగ్రాఫర్ అప్రోచ్ అన్నదానం చేపట్టి మతసామరస్యం చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమంతా మనుషులం మానవత్వమే మన మతం ప్రతి మతంలో కొన్ని సుగుణాలుంటాయని తెలిపారు. అలాగే కొన్ని నచ్చని అంశాలూ ఉంటాయని, మంచితనం, మానవత్వం అనే సద్గుణాలు లేని మతం యేదైనా సంస్కరించబడాల్సిందే అని అన్నారు. ప్రతి ఏడు గణపతి వద్ద ప్రసాదం లడ్డూ వేలం పాటలో పాల్గొంటున్నట్టు తెలిపారు.



అన్నదానం చేస్తున్న అప్రోచ్

జీపీ తరపున ఆర్థికసాయం

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలంలోని ఇసాయిపేట్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పోతుల బుజ్జి ఇల్లు కొద్దిరోజుల క్రితం కురిసినటువంటి భారీ వర్షాలకు కూలిపోయింది. కుటుంబానికి భరోసగా ఇసాయిపేట్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శనివారం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయత్రి బాలా గౌడ్, ఎంపిటిసి కడెం లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ రంజిత్, పంచా యతీ సెక్రెటరీ దర్శన్, వార్డు సభ్యులు దేవయ్య, గోపాల్ రెడ్డి, రమేష్, శేఖర్, బాలయ్య, కిషన్, నరేష్, కరోబార్ లక్ష్మణ, రాజు, పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్

ఓటరు చేతిలోనే సుస్థిర ప్రజాస్వామ్య నిర్మాణం

• ఓటు హక్కు వినియోగం నైతిక బాధ్యత
• కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని, ఓటరుగా నమోదయిన ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం కామారెడ్డి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలోని ఆడిటోరియంలో ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రతి ఓటు కీలకమైనదని, ఒక్క ఓటు గెలుపు ఓటములు నిర్ణయించే వీలుందని అన్నారు. సుస్థిరమైన ప్రజాస్వామ్య నిర్మాణం ఓటరు చేతిలో ఉందని, ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా తమ ఓటు హక్కు నియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈవీఎం, వివిప్యాట్ ల ద్వారా ఓటు వేసే విధానంపై విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించి అవగాహన కలిగించారు. కామారెడ్డితో పాటు ఎల్లారెడ్డి, బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎవరెస్టు శిఖరం అధిరోహిత మాలవత్ పూర్ణ మాట్లాడుతూ ఓటు అనేది మన హక్కని, బాధ్యతగా గుర్తించి ఓటు హక్కు వినియోగించాలని సూచించారు. ఓటు వజ్రా యుధం లాంటిందని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛదంగా ఓటు వేయాలని హితవుపలికారు.





మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్, మలావత్ పూర్ణ.. ఓటుహక్కు వినియోగంపై విద్యార్థుల నాటిక



ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై ప్రదర్శించిన నాటిక ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రధానాచార్యులు కిష్టయ్య అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల లెక్కలు తీయండి

• బ్యాంకు లావాదేవీలు, మద్యం అమ్మకాల వివరాలు అందజేయలి : కలెక్టర్

గత శాసనసభ, పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన బ్యాంకు లావాదేవీల వివరాలు, మద్యం అమ్మకాల వివరాలు ప్రస్తుతం ఆరు మాసాలలో జరిగిన బ్యాంకు లావాదేవీలు, మద్యం అమ్మకాల వివరాలు రేపటిలోగా అందజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ లతో కలిసి కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడారు. రాబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు గత ఎన్నికలలో జరిగిన అనుభవాలను మననం చేసుకొని వాటిని అధిగమించుటకు తగు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అందులో భాగంగా సమాన ప్రక్రియ పద్ధతి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)ను గత ఎన్నికలల్లో నియోజక వర్గంలో విచ్చలవిడిగా ధన వ్యయం చేసిన వివరాలను సెక్టార్ వారీగా, పోలింగ్ బూతుల వారీగా సమగ్ర నివేదిక అందించాలన్నారు. అదేవిధంగా గత ఎన్నికలల్లో నేరాలకు పాల్పడి రిజిస్టర్ చేసిన కేసుల వివరాలు, కుల, మత సంఘర్షణలు తదితర సంబంధించిన కేసుల వివరాలు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వివరాలు అందజేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం , కేసులు నమోదు చేసిన వివరాలు, మాదక ద్రవ్యాల నిరోధక క్రింద నమోదు చేసిన కేసుల వివరాలు, తరచుగ నేరాలకు పాల్పడే వారి వివరాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆబ్కారీ అధికారి రవీంద్ర రాజు, ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ భార్గవ్, ఎస్.బి. సి.ఐ. చంద్రశేఖర్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలు చేస్తున్నాడని దాడి..

మనస్తాపంతో వృద్ధుడి ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి

అంతరిక్షంలోని చందమామ చెంతకు చేరుతున్నా.. గ్రామాల్లో మాత్రం మూఢ నమ్మకాలు కొనసాగుతూనే ఉన్నాయి. మూఢత్వం ముదిరి దాడులకు సైతం దిగుతున్నారు. తాజాగా మంత్రాలు చేస్తున్నాడనే ఆరోపణతో దాడి చేయగా.. తీవ్ర మనస్తాపానికి గురై వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎడ్ల బాలరాజు (75) అదే గ్రామానికి చెందిన ఎర్ర పావని ఇంటి ముందర శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు పసుపు కుంకుమ వేసి మంత్రాలు చేస్తున్నాడనే ఆరోపణతో ఆమె భర్త నవీన్, బావలు రాజు, రాము, చిన్న మామ ధర్మయ్య బాలరాజును చితకబాధారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలరాజు శనివారం ఉదయం 11 గంటలకు కన్నాపూర్ రోడ్, కస్తూర్బా గురుకుల పాఠశాల వద్ద గుర్తుతెలియని విషమును సేవించి అపస్మారక స్థితిలోకి చేరాడు. చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. భార్య బాలరాజవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.



మృతిచెందిన బాలరాజు

రంగురాళ్ల కలకలం

పలువురిపై కేసు నమోదు

నవతెలంగాణ-రామారెడ్డి

రంగురాళ్లను సేకరించి, తరలిస్తుండగా ట్రాక్టర్‌తో సహా తప్పించుకున్న వారిపై, అడవి అధికారుల విధులకు అంతరాయం కలిగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బట్టు తాండ అడవి ప్రాంతంలో ఆగస్టు 31వ తేదీ రాత్రి అడవి అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ట్రాక్టర్ పై ఆరు రంగు రాళ్ల సంచులను తరలిస్తూ, ఫారెస్ట్ అధికారులను చూసి రంగురాళ్ల సంచులను కిందపడేసి, ట్రాక్టర్‌తో పాటు పరారయ్యారు. విచారణ చేపట్టగా మండలంలోని పట్టుతాండం చెందిన రాతుల కిషోర్, రాతుల మాన్సింగ్, ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 17 టి 71 12 గా తేలడంతో, ట్రాక్టర్ను సీల్ చేయడానికి బట్టు తాండాకు వెళ్లగా, బట్టు తండా కు చెందిన మహిళలు, పురుషులు కలిసి, విధులకు ఆటంకం కలిగిస్తూ, రాళ్లతో, కట్టెలతో అధికారులపై దాడి చేశారని, గాయాలతో బయటపడ్డామని, దాడి చేసిన వారిపై, విధులకు ఆటంకం కలిగించిన వారిపై, రంగురాలను తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెడ్డిపేట్ సెక్షన్ అధికారి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.



అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

• 30 వరకు చివరి గడువు : గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని కామారెడ్డి లో గల గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్, హిస్టరీ, బోటని బోధించేందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 లోపు దరఖాస్తులను సమర్పించాలని కోరారు. పిజీలో 55 శాతం, నెట్ లేదా సెట్ పాస్ కావాలని తెలిపారు. పీ హెచ్ డీ వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. వివరాల కోసం 8500400635 కు సంప్రదించగలని సూచించారు.

స్నేహాసొసైటీలో హెల్త్‌క్యాంప్



హెల్త్‌క్యాంప్ శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా జడ్జి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని స్థానిక మారుతినగర్‌లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ పాఠశాలలో అంతర్జాతీయ - సంకేతభాష, బధిరుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమునికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాల హాజరై ప్రసంగించారు. అనంతరం హెల్త్‌క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ సాంకేతిక బధిరుల దినోత్సవ సందర్భంగా వినికిడి సమస్యలున్న విద్యార్థులకు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వారికి కావలసిన వినికిడి యంత్రాలను వారికి అందించాలని అనుకుంటున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి మరో గౌరవ అతిథిగా జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి పద్మావతి, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుధామ లక్ష్మి పాల్గొని తాను సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ కిరణ్మయి, వైద్యులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఏపీఎం విక్రంరెడ్డి

నవతెలంగాణ-మెండోరా

ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను వినియోగించుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎం విక్రంరెడ్డి సూచించారు. మెండోరా మహిళా సమైక్య సర్వసభ్య సమావేశ శనివారమిక్కడ నిర్వహించారు. 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఆర్థిక లావాదేవీలపై ఆమోదం తెలిపారు. అదేవిధంగా మార్పు చెందిన బైలాను వివరించి ఆమోదించున్నట్టు తెలిపారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్లాన్, బిజినెస్ ప్లాన్ తయారు చేసుకున్నట్టు తెలిపారు. సమావేశంలో సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ పాలకవర్గం సభ్యులు, ఈసీ సభ్యులు, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

• అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-బిచ్కుంద

ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు పలు అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ప్రజల్లోకి తీసుకెళ్లి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని జుక్కల్ శాసనసభ్యులు అసెంబ్లీ ప్యానెల్ స్పీకర్ హనుమంత్‌షిండే అన్నారు. శనివారం బిచ్కుంద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అశోక్ పటేల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే పలు శాఖల అధికారులతో శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు నాయకులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పాటుపడాలన్నారు. త్వరలోనే ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను, నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను త్వరగతిన పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని పంచా యతీరాజ్ ఏఈ మధుసూదన్‌ను సూచించారు. విద్యుత్, శిశు సంక్షేమ, ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బి, నీటిపారుదల శాఖ, త్రాగునీటి శాఖ అధికారుల ముందు గ్రామా ల్లో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ, పుల్కల్ సొసైటీ చైర్మన్ రామ్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పటేల్, కోఆప్షన్ సభ్యులు జావీద్ సిద్దికి, ఎంపీడీవో ఆనంద్, తహసిల్దార్ లక్ష్మణ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు సాయిలు, సంగీత, ఎంపీటీసీలు బండకింది సాయిలు, చంద్రకళ, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి



కేజీబీవీలో వంటగదిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

• కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చిత్రా మిశ్ర అన్నారు. పాఠశాలకు ఏమైనా అవసరాలు ఉంటే సోమవారంలోగా నివేదిక అందించాలని పాఠశాల ప్రత్యేక అధికారిని గంగా మణికి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో వంటగదిని, మరుగుదొడ్లు, మూత్రశాలలను, పరిసరాలను పరిశీలించారు. వంటగదిలో నిలువ ఉన్న కూరగాయలను, ఆహార ధాన్యాల నాణ్యతలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే తక్షణమే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి పరిక్షలు చేయించాలన్నారు. ఆమె వెంట జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్, తదితరులు ఉన్నారు.


26న నెట్‌బాల్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-గాంధారి/పిట్లం

గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో సబ్ జూనియర్ బాలుర, బాలికల నెట్ బాల్ ఎంపిక పోటీలు నెట్ బాల్ సబ్ జూనియర్ బాలుర, బాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈ. శ్రీధర్, బి. రఘురాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఒరిజినల్ బోనఫైడ్, ఆధార్ కార్డు కలర్ జిరాక్స్ తీసుకుని గాంధారి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండివేట్ నందు ఉదయం 10గంటలకు హాజరు కావాలని సూచించారు. ఈ ఎంపిక పోటీలకు క్రీడాకారులు 16సం లోపు ఉండాలని (2008 మార్చి 31వ తేదీ తర్వాత జన్మించి ఉండాలని), మరిన్ని వివరాలకు పీఈటీ రఘురాం (7097047036)ను సంప్రదించగలని తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఎంపికైన విద్యార్థికి అభినందన

పిట్లం : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన అలావత్ రామ్ చరణ్ కు ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి రసూల్, ఉపాధ్యాయ బృందం శనివారం అభినందిం చారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలను పాఠశాల క్రీడా ప్రాదికర సంస్థ(ఎస్ జి ఎఫ్) జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మండల కేంద్ర బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న అలావత్ రాంచరణ్ కు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవి సింగ్ , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన రామ్‌చరణ్



పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు

పరిసరాల్లో ఎన్ఎస్ఎస్ పరిశుభ్రత

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ శివారు ప్రాంతంలో పడి వేసిన చెత్త చెదారాన్ని తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్ధిరాజు, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

25 నుంచి ఆశాల సమ్మె

• కరపత్రాల ఆవిష్కరించిన సీఐటీయూ నాయకులు, ఆశాలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆశా వర్కర్ల సెప్టెంబర్ 25 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేద్దామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ. 18,000/-లు నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఇతరాత్ర డిమాండ్‌లు పరిష్కరించేందుకు సమ్మె చపడుతున్నట్టు తెలిపారు. సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, లావణ్య, అంబికా, సునీత, రాధిక, విజయ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఆలూర్ సొసైటీ చైర్మన్‌గా శ్రీనివాస్

త్వరలో ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ ప్రాథమిక సహకార సంఘం నూతన చైర్మన్‌గా త్వరలో తంబూరి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఒప్పంద ప్రకారం ఆలూరు సొసైటీ చైర్మన్‌గా కల్లెం బోజారెడ్డి రెండున్నర సంవత్సరాలు చైర్మన్‌గా పని చేశారు. త్వరంలో తంబూరి శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు.



ఈ సందర్భంగా శనివారం శ్రీనివాస్ నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. సొసైటీ పరిధిలో గల ఇస్సపల్లి, మచ్చర్ల, దేగాం, గగ్గుపల్లి, ఆలూరు గ్రామాల రైతులకు సొసైటీ ద్వారా ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు. ఆలూర్‌లో 3, దేగాంలో ఒకటి 250 మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మించామని, త్వరలోనే మచ్చర్ల, ఇస్సపల్లిలో కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందించేందుకు పంట రుణాలు, అవసరమైన దీర్ఘకాలిక రుణాలు అందించడం, పంటల కొనుగోలు చేసి మద్దతు ధర కల్పిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో ఆలూరు సొసైటీని అభివృద్ధి పథంలో కొనసాగేలా కృషి చేస్తానని వివరించారు.

నష్టపోయిన సోయాకు ఫసల్ బీమా అమలు చేయాలి

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్రంలో వర్షాధారంపైనే ఆధారపడి పంటలు పండించే జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులకు పంట నష్టానికి ఫసల్ బీమా యోజన అమలు చేసి పంట నష్టాన్ని అందించాలని జుక్కల్ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్నూర్ మండలంలోని శివారు ప్రాంతాన్ని నాయకులు సందర్శించి వైరస్‌తో నష్టపోయిన సోయా పంటను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కేసీఆర్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ రైతు బంధు కాకుండా ఇతర రాష్ట్రాల్లో అమలు అయ్యే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలుపరిచి నష్టపోయిన పంటలకు ఎకరానికి 30 వేల రూపాయలు అందించాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్లు అడగటానికి రైతుల వద్దకు వెళ్లవలసిన వాటిని దృష్టిలో పెట్టుకొని నష్టపోయిన పంటకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని లేకుంటే రైతులు తిరగబడతారని స్పష్టంచేశారు. కార్యక్రమంలో డీఎస్పీ పార్టీ నియోజకవర్గ నాయకులు మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్ ఆయనతోపాటు కర్రే వార్ రాములు పాల్గొన్నారు.

హెల్మెట్లు పంపిణీ



నవతెలంగాణ-మోర్తాడ్

ఇటీవల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన లబ్ధిదారులకు హెల్మెట్లను శనివారం పంపిణీ చేశారు. లర్నింగ్ లైసెన్స్ పొందిన ప్రతి ఒక్కరికి బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రతి ఒక్కరికి హెల్మెట్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా ప్రమాదం జరిగిన బాధితుడికి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండడానికి ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేస్తున్నట్లు జడ్పిటిసి రవి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచులు, ఎంపీపీ, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 పరీక్ష రద్దు చేయడం సిగ్గుచేటు

- సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు గోర్తా రాజేందర్

నవతెలంగాణ-ఆర్మూర్



గ్రూప్ 1 పరీక్ష మళ్లీ రెండోసారి కూడా హైకోర్టు రద్దు చేయడం సిగ్గుచేటని సర్పంచ్‌ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోర్త రాజేందర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది చాలా బాధాకర విషయం తెలంగాణ పోరాట అస్తిత్వమే నీళ్లు, నిధులు, నియమకాలు, కానీ తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వం నియామకాలలో పూర్తి అశ్రద్ధ, అలసత్వం, అవినీతి ప్రదర్శిస్తూ తెలంగాణ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని అన్నారు.

కానిస్టేబుల్ సస్పెండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ శనివారం తెలియజేశారు. వివరాల్లోకి వెళితే నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కె.మహేష్ బాబు, కానిస్టేబుల్ నెంబర్ 544కు సంబంధించి ఇటీవల నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదురాలితో (ఒక మహిళ)తో ఫిర్యాదు తీసుకున్న అనంతరం ఆమె సెల్ ఫోన్ నెంబర్ తీసుకుని, ఆమెతో అసభ్యకరంగా, అనుచితంగా వ్యవహరించి, భార్యభర్తల మధ్య భేదాలు వచ్చేవిధంగా వ్యవహరించినందుకు ఆ విషయం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ శనివారం ఆ కానిస్టేబుల్ మహేష్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం పూర్తిస్థాయి విచారణ కోసం నిజామాబాద్ ఏసిపి కిరణ్ కుమార్‌ను నియమించినట్టు తెలిపారు. ఇలాంటి చర్యలు ఎవరు పాల్పడిన సహించేది లేదని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ హెచ్చరించారు. కాబట్టి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కింది స్థాయి సిబ్బంది నుంచి సీపీ స్థాయి అధికారుల వరకు జాగ్రత్త వహించాలని లేనియెడల చర్యలు తప్పవని అన్నారు.

పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలి

- మై విలేజ్ ఫౌండర్ నాగేంద్ర



గురుకులంను సందర్శిస్తున్న నాగేంద్ర

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాలవత్ పూర్ణను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని మై విలేజ్ ఫౌండర్ నాగేంద్ర అన్నారు. ఎడపల్లి మండల పరిధిలో గల గురుకుల పాఠశాల కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్ణ అతి చిన్న వయసులోనే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి గిన్నిస్ బుక్ రికార్డు సాధించిందని అన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లోనూ బాలికలు ఎల్లప్పుడూ ముందుండి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ సుహాసిని రెడ్డి ప్రవాస భారతీయులు, మై విలేజ్ ఫౌండర్ వ్యవస్థాపకులు నాగేంద్రను సన్మానించి పూలబొకెను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడ్‌బిలోలి రామాలయ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి రామాలయ కమిటీ చైర్మన్‌గా పెద్దోళ్ల సుధాకర్‌రావు శనివారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కమల చైర్మన్‌తో పాటు, సభ్యులకు ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా పురం రాజు, డి.సాయిలు, ధర్మన్న, అనుమవ్వను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గతంలో చైర్మన్ కార్యదర్శులుగా పనిచేసిన లింగాల అబ్బన్న, మల్లా సాయిలు, గ్రామపెద్దలు ఎండి మౌలానా, హనుమంతరావు, లింగారెడ్డి, అర్కెల శ్రీనివాస్, మధు, పార్వతి రాజేశ్వర్, అన్వర్, ఉమార్, ప్రతాప్‌రెడ్డి, బాబా, అవధూత్‌రావు, అనంతరావు, చరణ్, ఉమేష్, హరిగౌడ్, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల గ్రామంలోని 17 గణేష్ మండపాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి శనివారం 10 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్, రవి, శివశంకర్, అనిల్, రమేష్, జనార్ధన్, రాజేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో శ్రమదానం నిర్వహించిన సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన ప్రైమరీ పాఠశాల, అంగన్వాడి కేంద్రం ఆవరణలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ కార్యదర్శి రాజేందర్‌రావు, అంగన్వాడి టీచర్లు సురేఖ, సుజాత, రాజ్యలక్ష్మి, రజిత, ఆశావర్కర్లు రేవతి సుజాత, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

50వ రోజు కార్మికులు రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-బోధన్‌టౌన్

పట్టణంలోని శక్కర్‌నగర్‌లో నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో శనివారం 50వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా శివసేన పార్టీ మద్దతు తెలిపింది. బోధన్ పట్టణ శివసేన ఉపాధ్యక్షులు జకారం మధు బాబు మాట్లాడుతూ.. కార్మికులకు రావలసిన 97 నెలల బకాయిలు, చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఫ్యాక్టరీ లే ఆఫ్ ఎత్తివేసి వాళ్ళని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివసేన ప్రధాన కార్యదర్శి బండారుపల్లి కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు పాండవుల భూమన్న, రాజు, శ్రీకాంత్, శ్రీను, అనిల్, బి.వి.ఎస్ నాయకులు లోకేష్‌గౌడ్, లింగం, కిరణ్, ఆకాష్, కార్మికులు, రాంగునాథ్, శ్రీనివాస్, కె.మంగ్య, యస్‌కే షరీఫ్, అన్వర్, మోహిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఎ.రఘు ప్రోత్సాహంతో శనివారం ముప్కాల్‌కు చెందిన పాండురంగ బుక్ డిపో రామరాజ్, ఉమేష్ 2500 రూపాయల విలువ గల నోట్ బుక్స్, ఇంగ్లీష్ మీడియం బుక్స్, వర్క్ బుక్స్‌ను మాజీ ఎంపీపీ మానేటి నాగభూషణం చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రేణుక దేవి, వార్డు సభ్యులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు లలిత పాల్గొన్నారు.

మాటిస్తే మడమ తిప్పం

- చేసి చూపడమే కాంగ్రెస్ నైజం
- 6గ్యారంటీ కార్డ్ హామీలు నెరవేర్చుతాం
- మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లోనే ప్రజల ముందు ప్రవేశపెట్టిన 6గ్యారంటీ కార్డ్‌లలో పేర్కొన్న వాటిని నెరవేర్చుతామని, ఒకసారి మాటిస్తే మడమ తిప్పకుండా చేసి చూపడమే కాంగ్రెస్ పార్టీ నైజామని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి అన్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అదోగతి పలు చేశారని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి మోచేతికి బెల్లం అంటించి మిన్నకుండి పోయారని అలాంటి వారి మాటలు ప్రజలు మరోసారి వినేందుకు సిద్ధంగా లేరని తెలిపారు. శనివారం ఇందల్‌వాయి మండలంలోని గుట్ట కింది తండా, డొంకల్, కోటల్‌పల్లి, డొంకల్ తాండ, గౌరారం, లింగాపూర్ గ్రామాలలో గడప గడపకూ కాంగ్రెస్.. పల్లెపల్లెకూ భూపతిరెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ గ్రామంలో చూసినా గతంలో ఇందిరమ్మ ఇండ్లే ఉన్నాయని ఇది మాటల ప్రభుత్వమని, కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ నేరవేర్చుతుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని, ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల సహాయం పూర్తి సబ్సిడీతో అందజేస్తామని తెలిపారు. విద్యార్థులందరికీ ఫీజు రియింబర్స్‌మెంట్ అందజేస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, నివాస గృహాలకు 200ల యునిట్లు ఉచితంగా అందజేసి తీరుతామని మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి భాహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ 6 డిక్లరేషన్‌లను గ్యారెంటీ కార్డుగా ముద్రించి వాటిని ప్రజల సమక్షంలో ప్రకటించారని వివరించారు. దానిలో భాగంగానే ప్రతి గడప గడపకు ప్రకటించిన విధంగా ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్ రూంలు మాటలకే పరిమితం అయ్యాయని వివరించారు. వరి క్వింటాలుకు రూ.2500 మద్దతు ధర, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులకు నెలకు 4000 చొప్పున పెన్షన్ అందజేస్తామని, ఇంటి పెద్ద మహిళలకు 2500వేలు ప్రతి నెలా, ఆరోగ్య శ్రీ పథకంలో 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సలు, రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు రూ.12 వేల సహాయం, రైతుబంధు పథకంలో భాగంగా 15000 రూపాయలు, ప్రతి ఏడాది 2లక్షల ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. అంతకుముందు పలు గ్రామాలలో డప్పు వాయిద్యాలు, హారతులతో మహిళలు ప్రజలు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోత్యారి నవీన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, గంగామని, ఎన్ఎస్‌యుఐ రూరల్ ఇంచార్జీ ఆశిష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, నారాయణ, కర్స మోహన్, గంగక్క, ఎంపీ గంగారం, ప్రకాష్, విజయ్, శ్రీను, రాజన్న, గణేష్, సురేష్, శ్రీనివాస్, విజయ్, అంబర్ సింగ్, యాచారం సాయిలు, పీర్ సింగ్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకూ కాంగ్రెస్‌లో పాల్గొన్న భూపతిరెడ్డి, నాయకులు

గర్భిణులకు సమతుల ఆహారం అవసరం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

గర్భిణులకు సమతుల ఆహారం అవసరమని, తద్వారా శక్తి, రక్షణ ఉంటుందని, ఇదే కాకుండా పుట్టబోయే బిడ్డకు మంచి పోషకాలు అందుతాయని నిజామాబాద్ జిల్లా శిశు సంక్షేమాధికారిని ప్రాజెక్ట్ డైరెక్టర్ రసూల్ బి అన్నారు. శనివారం ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలోని రైతు వేదికలో పోషణ అభియాన్ పోషణ మాసంలో భాగంగా పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పిల్లలకు అన్నప్రాసన, సాముహిక అక్షరాభ్యాసం చేసిన అనంతరం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రసూల్ బీ మాట్లాడుతూ గర్భిణులు విటమిన్ లోపం వల్ల వచ్చే అనర్థాలను అర్థం చేసుకుని తక్కువ ఖర్చుతో ఆకుకూరలు తీసుకుంటూ ఉండాలని ఇదే కాకుండా నారింజ పండ్లను, ఫలాలను, పోషక ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు జెండా ఆవిష్కరణతో ప్రారంభించి, పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తల్లులకు పౌష్టికారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఓ స్వర్ణలత, సర్పంచ్ పాశం సత్తెవ్వ నర్సింలు, హెల్త్ సూపర్వైజర్ శంకర్, సూపర్వైజర్లు వరలక్ష్మి, సునీత, సరిత రాజలక్ష్మి భాగ్యలక్ష్మి, కవిత, పోషణ సమన్వయకర్త రాంబాబు, రంజిత్, తోపాటు మండలంలోని ఇందల్ వాయి,సిర్నపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీలు వనజ, ఆసిఫా శారద, శోభ, అరుంధతి, జమున, ప్రమీల, సిద్ధం లక్ష్మి అబ్బా గంగమణి, ఆశలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో శ్రమదానం



శ్రమదానం నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్, బషీరాబాద్ గ్రామాల్లో శనివారం స్వచ్ఛతహిసేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం కార్యక్రమాలను నిర్వహించారు. హాసకొత్తూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఉపకేంద్రం ఆవరణలో చెత్తాచెదారం ఊడ్చి శుభ్రం చేశారు. బషీరాబాద్‌లో సర్పంచ్ సక్కరం అశోక్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆయా కాలనీలతో పాటు పాఠశాలలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేస్తున్నామన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు విరివిగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హాసకొత్తూర్‌లో ఉపసర్పంచ్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్ హరీశ్, గ్రామస్తులు, బషీరాబాద్‌లో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పిఈటి గంగాధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఉద్యోగ మేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 25న ఉదయం 10.30 నుంచి 2.30 గంటల వరకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు ఉద్యోగ మేళా నిర్వహించారని, జిల్లా ఉపాధి కల్పనా అధికారి సిరిమల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ప్రముఖ క్రెడిట్ అక్సెస్ గ్రామీణ కంపెనీలో రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టులు ఉన్నాయని, వీటికి ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగిన వారు, 18సంవత్సరాల నుంచి 30సంవత్సరాలలోబడి ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 9581768413, 6305743423, 9959456793 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

పిచ్చి మొక్కలను తొలగించిన అధికారులు

నవతెలంగాణ-భీంగల్

స్వచ్ఛ తాహి సేవా పక్షోత్సవాలలో భాగంగా శనివారం పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను మండల అధికారులు ఎంపీడీవో రాజేశ్వర్, ఎంఈవో స్వామి, ఎంపీఓ గంగామోహన్, ఏపీఓ నరసయ్య తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ కూలీలు పాల్గొన్నారు.

సిరిపూర్‌లో నేడు ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని సిరిపూర్ గ్రామానికి రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం పర్యటించనున్నారని మోపాల్ ఎస్సీ సెల్ కన్వీనర్ కంజర భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సిరిపూర్ గ్రామ కోటకి 50 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపనతో పాటు వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని, మోపాల్ మండలాన్ని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కంకణం కట్టుకున్నారని ఆయన తెలిపారు.

వినయ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రొద్దుటూరు వినయ్‌రెడ్డికి జన్మదిన సందర్భంగా మర్యాదగా కలిసి శాలువా పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం మండల అధ్యక్షుడు సోప్పరి వినోద్, మైనార్టీ మండల అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్‌ఖాన్, జిల్లా జనరల్ సెక్రెటరీ గన్న లక్ష్మణ్, రూరల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రామత్ అలీ, మైనార్టీ సెల్ యూత్ ప్రెసిడెంట్ మండల్ నియామత్ అలీ, మండల యూత్ ఉపాధ్యక్షులు ప్రణయ్, నక్కల నవీన్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం ఉదయం మండల కేంద్రంలో రైతు వేదిక సభ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా బాధితుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనట్లు గుర్తుచేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మెరుగైన వైద్యం అందుతోందని అన్నారు. ముప్కాల్ 08, రెంజర్ల 08, కొత్తపల్లి 06, వేంపల్లి 03, నల్లూరు 03, నాగంపేట్ 01, ఇలా మండలం మొత్తంగా (29) మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జోషి ఉమ శంకర్, రెంజర్ల సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, వేంపల్లి ఉప సర్పంచ్ జక్కు గంగాధర్, కో అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, టి.సాయన్న, టీవీ. శంకర్, గద్దల రమేష్, నవీన్ డాక్టర్, గాండ్ల చిన్న బాల్ రాజ్, వేంపల్లి, నాగంపేట్, రెంజర్ల గ్రామాల పార్టీ అధ్యక్షులు దాసరి గంగాధర్, శ్యామ్, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లాలి

- వ్యక్తిత్వ వికాస నిపుణుడు నరహరి

నవతెలంగాణ-భీంగల్

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా సన్మార్గంలో ముందుకు వెళ్లాలని అప్పుడే అనుకున్నది సాధిస్తారని వ్యక్తిత్వ వికాస నిపుణుడు నరహరి సూచించారు. శనివారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ ప్రోద్బలంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్బా చిరంజీవి పర్యవేక్షణలో ఇంటర్ చదివే విద్యార్థులకు చదువుపై ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి నరహరి మాట్లాడుతూ.. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని ఏ విధంగా చేరుకోవాలి, క్రమశిక్షణతో జీవితంలో ఎలా అడుగులు వేయాలి, జ్ఞాపక శక్తిని ఎలా పెంచుకోవాలి, కోపాన్ని ఎలా తగ్గించుకోవాలో అనే అంశాలపై ముందుగా అవగాహన కల్పించారు. విద్యార్థులలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్న దృఢనిచ్ఛయాన్ని నెలకొల్పారు. విద్యార్థులు ఇలాంటి ఆలోచనలతో ముందడుగు వేయాలని మార్గనిర్దేశం చేశారు. గురువుల విలువ తెలియజేశారు. విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరగడానికి యోగ, ధ్యానం దోహదం చేస్తాయని కనక ప్రతి విద్యార్థి ఉదయం పూట చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్బా చిరంజీవి, యూనిట్ అధికారులు వి.కృష్ణదాస్, జి.సాయికుమార్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరహరి

కేసీఆర్ హయాంలో ప్రభుత్వ ఆస్తి ధ్వంసం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తుంది ముఖ్యమంత్రి కేసీఆరే అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. శనివారం ధర్నాచౌక్‌లో అంగన్వాడీలు, ఆయాలు చేస్తున్న సమ్మెకు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మద్దతు తెలిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు, ఆయాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తుంటే వారి సమస్యలు పరిష్కరించకపోగా, వెలుగు డిపార్ట్మెంట్ వారితో అంగన్వాడి సెంటర్ తాళాలు పగులగొట్టించి సెంటర్‌ను నడపాలని ఆలోచన చేయడం కెసిఆర్‌కే చెల్లిందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే ఎవరి మీద నైనా కేసులు పెడతారని, మరి అంగన్వాడి సెంటర్లో తాళాలు పలగొట్టి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తుంటే కెసిఆర్‌పైన పోలీసులు ఎందుకు కేసు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో, ముఖ్యమంత్రి అయిన తర్వాత కెసిఆర్ ఇచ్చిన హామీలను పరిష్కారం చేయమంటే కాలయాపన చేస్తూ, సమ్మెను విరమిస్తేనే చర్చలు జరుపుతామనడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్, సంబంధిత శాఖ మంత్రులతో అంగన్వాడీ, ఆయాల సమస్యలపై చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని సిపిఐగా డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వాన్నీ రద్దు చేద్దాం : కాంగ్రెస్

నవతెలంగాణ-లింగంపేట్

గ్రూప్ 2 పరీక్షలు రద్దు చేసిన ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ప్రజలు విద్యార్థులు నిరుద్యోగులు ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి సిద్ధంగా ఉండాలని టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోదిన్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్టం వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని భావించిన విద్యార్థులు అనేక పోరాటాల ఫలితంగా సోనియ రాష్ట్రాన్ని ప్రకటిస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లుగా అధికారాన్ని చేపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు చేసి దానికి సంబంధించిన ఫీజు చెల్లింపులు తీసుకొని పోటీ పరీక్షల నిమిత్తం రాత్రనక పగలనక కష్టపడి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అయి పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో చివరికి ప్రతి పోటీ పరీక్షలను ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తుందని పేర్కొన్నారు. ఇకనైనా విద్యార్థులంతా మేల్కొని రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తమ ఉద్యోగాలు తాము సాధించుకుందామని పేర్కొన్నారు.

ఫైనాన్సర్ కిడ్నాప్ కలకలం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో ఓ ఫైనాన్సర్ కిడ్నాప్ చేసి చితకబాదిన ఘటన కలకలం రేపింది. నగరంలోని శివాజీచౌక్ నుంచి అనకొండ అబ్బన్న అనే ఫైనాన్స్ వ్యాపారిని నలుగురు వ్యక్తులు కిడ్నాప్ చేసి జీజీ కాలేజీ సమీపంలోకి తీసుకెళ్లి చితకబాది పరార్ అయ్యారు. గంగోనే గంగాధర్ తో పాటు వచ్చిన నలుగురు వారికి రావలసిన బాండ్ లు ఇవ్వాలని అడగగా ఇవ్వకపోవడంతో గంగోనే గంగాధర్, తన కుమారుడు, వాళ్ల దోస్తులు గంగా ప్రసాద్, మరో వ్యక్తి మొత్తం నలుగురు కలిసి తనను ఆటోలో కూర్చోబెట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఖానాపూర్ వెళ్దామని నలుగురు అడగగా వారితో వెళ్లానని అక్కడి నుండి ఖానాపూర్ తీసుకువెళ్లే రోడ్డు మార్గమధ్యలో ఆటోను ఆపి తనను రోడ్డుపైనే నలుగురు కలిసి అలకొండ అబ్బన్నను చితకబాదారని చితకబాదాక పక్కనే ఉన్న కుంట వద్ద పడేసారని ఆధార్ కార్డు ఆర్ సి బుక్ లైసెన్స్ డబ్బులు ఈ నలుగురు గుంజుకున్నారని బాధితుడు ఫైనాన్సర్ రూరల్ పోలీసులకు చెప్పారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

డిమాండ్లు సాధించే వరకూ సమ్మె

- స్పష్టంచేసిన అంగన్‌వాడీలు
- 13వ రోజుకు చేరిన సమ్మె
- సీఐటీయూ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం




తాడ్వాయి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు.. పిట్లంలో..

నవతెలంగాణ-విలేకరులబృందం

తమ న్యాయమైన డిమాండ్లు సాధించే వరకూ సమ్మె బాట వీడబోమని అంగన్‌వాడీ ఉద్యోగులు స్పష్టంచేశారు. కనీస వేతనం, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్, పెన్షన్ తదితర డిమాండ్లు పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్‌వాడీల సమ్మె శనివారంతో 13వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

తాడ్వాయి : అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాడ్వాయి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల మొండివైఖరి వీడాలని, అంగన్‌వాడీల డిమాండ్‌లు పరిష్కరించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

పిట్లం : అంగన్వాడీ టీచర్లు , హెల్పర్లు తమకు పర్మినెంట్ చేసి 26 వేల రూపాయల కనీస వేతన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకపోవడంతో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడీ టీచర్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంగన్వాడీ టీచర్లపై రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తూ వారు చేపట్టిన సమ్మె పట్ల నిరంకుశ ధోరణి అవలంబిస్తూ, లేనిపోని ప్రకటనలు గుప్పిస్తూ సమ్మె విచ్ఛిన్నం చేసే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇదే ధోరణి అవలంబిస్తే ప్రభుత్వానికి తగిన మయములో గుణపాఠం చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాధా, జంగం సుమలత , అన్నారం అనురాధ , సుజాత , కారేగావ్ అనురాధ , జగదీశ్వరి , గౌరవ్వ , పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మెలోనే..

పెద్దకొడప్‌గల్ : మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 13 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడం సిగ్గుచేటని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 26 వేల జీతం, పెన్షన్, ఉద్యోగ భద్రత, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా ఐదు లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పద్మ, జ్యోతి, వనజ, కమల, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.

13వ రోజుకు చేరుకున్న అంగన్వాడి సమ్మె

బిచ్కుంద : తమ న్యాయమైన డిమాండ్ల నెరవేర్చాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు సమ్మె చేస్తున్న ప్రాంగణంలో పాటలు పాడుతూ బతుకమ్మ ఆడి నిరసనలు చేపట్టారు. అనంతరం బిచ్కుంద, కందర్ పల్లీ ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తల అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. 26 వేలకు జీతాలు పెంచి 5 లక్షల జీవిత బీమా ప్రకటించాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆమెతోపాటు మండల అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఉన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

గాంధారి : గాంధారి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా వద్ద ప్రభుత్వ తీరుకు నిరసనగా ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

రామారెడ్డి : అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరువధిక సమ్మెలో భాగంగా శనివారం 13వ రోజు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.26,000 వేతనం చెల్లించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మజ, ఇందిరా, బొమ్మిడి సుజాత, వెంకటలక్ష్మి సుజాత, సీత, గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : నసురుల్లాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మోకాళ్లపై కూర్చొని, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు రూ.10 లక్షలు, మినీ టీచర్లకు రూ. 5 లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందజేయాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి నెలకు రూ. 26 వేలు కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు. కనీస వేతనాలు 26 వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యాలు 10 లక్షలు టీచర్ కు ఆయాకు ఐదు లక్షలు అదే విధంగా టీచర్ రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యహరిస్తోందని ఆరోపించారు.

బాన్సువాడ (నసురుల్లాబాద్) : కనీస వేతనం అమలు చేయాలనే డిమాండ్‌తో బాన్సువాడ పట్టణంలో అంగన్వాడీ కార్యకర్తలు కదంతొక్కారు. సిఎం కేసీఆర్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. శనివారం బాన్సువాడ మండలం కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని వారు తప్పుబట్టారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు నాయకులు రవీందర్ మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి నెలకు రూ. 26 వేలు కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి తమ న్యాయమైన డిమాండ్లను సాధిస్తామని తెలిపారు.

అంగన్వాడి సమ్మెకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

అంగన్వాడీ ఉద్యోగులు బీర్కూర్ మండల కేంద్రంలో కామప్ప చౌరస్తా వద్ద నిరవధిక రిలే నిరాహార దీక్ష చేపట్టారు. శనివారం నిరవధిక సమ్మెలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేత మాజీ రాష్ట్ర ఎంపీటీసీ ఫోరం కన్వీనర్ యేలమంచిలి శ్రీనివాస్ అంగన్ వాడి టీచర్ల సమ్మెకు మద్దతు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యోగులకు న్యాయం జరగదన్నారు. కార్మికుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అంగన్వాడి టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కునిపూర్ రాజారెడ్డి, ఇక్బాల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





గాంధారిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు.. బాన్సువాడలో మాట్లాడుతున్న రవీందర్.. నసురుల్లాబాద్‌లో మోకాళ్లపై నిలబడి నిరసన

పెంచిన వేతనం అమలు చేయాలి

- మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్



మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-మద్నూర్

మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 3 వేల వేతనాన్ని వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మద్నూర్ మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్న భోజన కార్మికులతో ఆందోళన చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కండ్లకు గంతులు కట్టుకొని, మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేపట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా 2022 మార్చిలో ప్రతి ఒక్క మధ్యాహ్న భోజన కార్మికునికి నెలకు 3000 చెల్లిస్తానని హామీ ఇచ్చి కాలయాపన చేస్తూ 2023 మార్చి లో జీవో తెచ్చినప్పటికీ నెలకు 3000 చెల్లించడం లేదని అన్నారు. నిర్వాహకులకు ఇవ్వాల్సిన ఐదు నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదని అన్నారు. ప్రభుత్వం ఉన్నోడికి దోచిపెడుతుందని, లేనోళ్లకు బిచ్చమడుకోమని చెప్పే విధంగా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహకుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి వీడి వెంటనే బకాయిలు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, సాయమ్మ, , కార్మికులు భూదేవి, గంగమణి, లక్ష్మి, సరిత, పెద్ద సంఖ్యలో మధ్యాన్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.

పత్తిపంట పరిశీలన

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన ఏనుగు ప్రశాంత్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పత్తి పంటలో వచ్చే తెల్ల మచ్చ పేను బంక తామర దోమ పచ్చ పురుగు, వంటివి తొలిగిపోయేందుకు షిన్వా 160 మి.లీటరును ఒక ఎకరానికి పిచికారీ చేయలని రైతులకు సూచించారు. మందు మంచిగా పనిచేస్తుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యన్. నరేష్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ డి.శ్రావణ్ గౌడ్, సెల్స్ రిప్రిజెంటేటర్ ఏ.శ్యామ్ రావు రైతులు సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

ధర్మ యుద్ధం పోస్టర్‌లు ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలం పర్మల్ల గ్రామంలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25వ తారీఖున కామారెడ్డిలో తలపెట్టిన ధర్మయుద్ధం ర్యాలీ పోస్టర్‌లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు మాట్లాడుతూ ధర్మ యుద్ధం ర్యాలీకి ప్రతి ముదిరాజ్ ఇంటికి ఒకరు చొప్పున వెళ్తామని తీర్మానం చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇర్ల శ్రీనివాస్, సాయికుమార్ ముదిరాజ్, అంజయ్య ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, సాయిలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయింపు

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలంలోని బండ రామేశ్వర్‌పల్లి గ్రామంలో గల శ్రీ పార్వతీ రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి పది లక్షల నిధులను మంజూరు చేసినట్లు కామారెడ్డి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా నిధులు కేటాయింపునకు సహకరించినటువంటి ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావుకు జడ్పిటిసి మినుకూరి రామిరెడ్డికి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


దన్నూర్‌లో పోషణ మహాకార్యక్రమం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషన్ మహా కార్యక్రమం శనివారం మద్నూర్ మండలంలోని దన్నూర్ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. పోషణ మహా కార్యక్రమం ఈనెల ఒకటి నుండి 30 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ధన్నూర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, కిషోర బాలికలకు పోషక ఆహారం, చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అలాగే 1000 రోజులు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్, జీపి కార్యదర్శి ఇమ్రాన్, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామంలోని గర్భిణులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

39 లక్షలు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



ప్రొసీడింగ్ కాపీలే అందజేస్తున్న బాజిరెడ్డి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు. చల్లగరిగా గ్రామానికి చెందిన వడ్డెర సంఘానికి రూ.5లక్షల విలువగల ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. అలాగే చర్చిలో ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.3లక్షలు ప్రొసిడింగ్ అందజేశారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ కొరకు రూ.5లక్షల విలువగల ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. మోపాల్ మండల కేంద్రానికి మహిళా సమాఖ్య బిల్డింగ్ నిర్మాణం కొరకు రూ.20 లక్షల ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. నిజామాబాద్ రూరల్ మండలం జలాల్పూర్ గ్రామంలోని మహిళా బిల్డింగ్ మరమ్మతు పనుల కోసం రూ.3లక్షల విలువ గల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. పురాతన గ్రామ పంచాయతీ మరమ్మతుల పనుల కోసం రూ.3లక్షల ప్రొసీడింగ్ పంపిణీ చేశారు.

పేకాట ఆడుతున్నా పట్టించుకోరా..?

నవతెలంగాణ-రామారెడ్డి

పేకాట, జూదం ఆడటం చట్టరీత్య నేరమని, ఆడిన చట్టరీత్యా కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పవలసిన పోలీసులే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో ఇంట్లో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసిన కేసు నమోదు చేయలేదని, చూసి చూడనట్లు వదిలేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆడిన వారు ఎవరనేది మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా, నేరం చేసిన వారు ఎంతటి వారైనా, చట్టం దృష్టిలో నేరస్తులే కదా! యస్ఐ సుధాకర్ ను వివరణ కోరగా వారం రోజుల నుండి ఎలాంటి పేకాట కేసులు నమోదు కాలేదని తెలిపారు.

పంటలు పరిశీలన



వంటలు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలంలోని ఎంద్రియాల్ శనివారం మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, పత్తి మరియు సోయాచిక్కుడు క్షేత్రాలను సందర్శించారు. పంటల్లో గమనించిన చీడపీడలు అలాగే పోషక లోపాలు సవరణ వివరాలను రైతులకు సూచించారు. ముఖ్యంగా వరిలో కాండం తొలచు పురుగు ఉధృతని గమనించి దాని నివారణకు రైతులు పాటించవలసిన మెలకువలను సూచించారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఉందని, నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రా లెదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 ఎంఎల్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. సోయా చిక్కుడులో పల్లాకు తెగులు సోకిందని, దీని నివారణకు ఎకరానికి 300 గ్రా. అసిఫేట్ లేదా ఎకరానికి 40 గ్రా. అసిటామాప్రిడ్ పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విస్తీర్ణ అధికారులు రాకేష్ , సొసైటీ డైరెక్టర్ రాజిరెడ్డి , రైతులు మనోజ్ కుమార్ , బాపురావ్ , నరేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

మధ్యాహ్న భోజన వర్కర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు బి.మల్లేష్ డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలో మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సమ్మె శనివారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న వేతనాన్ని చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సొంతింటి కల సాకారం

- ఇండ్ల పట్టాల పంపిణీలో విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-కామారెడ్డి/భిక్కనూర్

బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వడంతో వారి సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. కామారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం నిరుపేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. గృహ లక్ష్మీ పథకం కింద లబ్ధిదారులు గృహాలను నిర్మించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకొని ఆదర్శ కాలనీగా మార్చుకోవాలని సూచించారు. కామారెడ్డి పట్టణంతో పాటు, బీబీపేట, జనగామ, మాందాపూర్ గ్రామాల పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి, దోమకొండ ఎంపీపీలు ఆంజనేయులు, బాలమణి, తహసిల్దార్ లత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు



భిక్కనూర్ : పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న విప్

భిక్కనూర్ : మండలంలోని గుర్జకుంట, ర్యాగట్లపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులను శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటుందని సూచించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన స్మశానవాటికలు, సిసి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, సంఘం భవనాలను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని, కామారెడ్డిలో కెసిఆర్ పోటీ చేస్తున్న సందర్భంగా భారీ మెజారిటీతో గెలుపొందె విధంగా ప్రతి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, గ్రామ సర్పంచులు మనోహరా రమేష్ రెడ్డి, అనసూయ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజమౌళి, ఆలయ పున్న నిర్మాణ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేశం, ఎంపీటీసీ మీనా దుర్గా బాబు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే
ప్రజాసంక్షేమం, గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే హనుమంతు షిండే

నవతెలంగాణ-మద్నూర్



ప్రారంభోత్సవం చేస్తున్న మ్మెల్యే హన్మంత్‌షిండే

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి జరుగుతుందని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లారా గ్రామంలో నిర్మించిన బాలుర ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని అలాగే పల్లె దవఖాన భవనం కమ్యూనిటీ హాల్ పలు నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమంలో గ్రామాల అభివృద్ధిలో దేశంలోని నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ హారిక, శ్రీనివాస్ పటేల్, ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మీబాయి, శంకర్ పటేల్, మద్నూరు సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పండిత్‌రావు పటేల్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సుధాకర్ పటేల్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బన్సీ పటేల్, ఎంఈఓ రాములు నాయక్, ఆయా శాఖల అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎక్లారా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేజీబీవి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

నవతెలంగాణ-మెండోరా

మెండోర కేజీబీవి పాఠశాలలో శనివారం పాఠశాల ప్రత్యేక అధికారిని ఎస్.పద్మ తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రత్యేక అధికారిని ఆదేశాల మేరకు ప్రతీ విద్యార్థిని తల్లిదండ్రులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో పాఠశాల ప్రత్యేక అధికారిని పద్మ మాట్లా డుతూ.. విద్యార్థినిలకు అందిస్తున్న నాణ్యమైన విద్య, విద్యార్థులకు నిర్వహి స్తున్న పరీక్షల గురించి వివరించి విద్యార్థులకు అందిస్తున్న నోట్‌బుక్స్, టెక్స్‌బుక్స్, యూనిఫాంల గురించి చర్చించారు. తల్లిదండ్రుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. సమావే శంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొంటారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పల విద్యాసాగర్ తెలిపారు. బాల్కొండ మండల కేంద్రంలో 1.90 కోట్లతో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ అధికారిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం, మండల కేంద్రంలో మండల ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం అదనపు గది నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో (10.4లక్షలు), వన్నెల్ బి గ్రామంలో వన్నెల్ బి నుండి ధర్మోరా బిటి రోడ్ రిన్యూల్ శంకుస్థాపన (1.50 కోట్లతో), బాల్కొండ ఎన్‌హెచ్ 16 నుండి పడగల్ వరకు వయా వన్నెల్ బి బిటి రోడ్డు రిన్యూల్ పనుల శంకుస్థాపన (2.50 కోట్లు), వన్నెల్ బి పడగల్ గ్రామాల మధ్య స్లాబ్ కల్వర్టు నిర్మాణం (40 లక్షలతో) చేపట్టిన పనులను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.

పర్మినెంట్ చేయాలి

- కొనసాగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె
- ఆర్మూర్‌లో మద్దతు తెలిపిన ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-విలేకరుల బృందం

తమను పర్మినెంట్ చేయాలని అంగన్‌వాడీ ఉద్యోగులు డిమాండ్ చేశారు. శనివారం 13వ రోజుకు నిరవధిక సమ్మె చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు వారి సమ్మెకు మద్దతు తెలిపారు.

ఆర్మూర్ : అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 చెల్లించాలని అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారంతో 13వ రోజుకు చేరుకుంది. సిఐటియు మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సమ్మె చేస్తున్నారని, అయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వంలా వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని వీరంతా మహిళా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని చెప్పారు. అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ప్రకటించి వారికి ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రావిటీ చెల్లించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం 5లక్షలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టు భర్తీ చేయాలని, ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పిల్లలకు పెంచాలని అంగన్వాడీకి పక్కా భవనాలు నిర్మించాలని, 60 సంవత్సరాల తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీలు 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారని, అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యలేవి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించలేదన్నారు. దీనివల్ల అంగన్వాడి ఉద్యోగులు చాలా నష్టపోతున్నారని అన్నారు. సిపిఐఎం ఏరియా కమిటీ సభ్యులు నడుకుడ నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీలు దశాబ్దాలుగా పనిచేస్తున్నా ఇప్పటికీ వారి సమస్యలు పరిష్కరించకపోవడం దయనీయమన్నారు. ప్రాజెక్ట్ మండల అధ్యక్షురాలు చంద్రకళ మాట్లాడుతూ తెలంగాణ అంగన్వాడి టీచర్ల ఆయాల న్యాయబద్ధమైన డిమాం డ్స్ నెరవేర్చకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చవిచూడక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జోహార్ సింగ్, అంగన్వాడీ టీచర్లు జగదాంబ, లక్ష్మీ, అనసూయ, ప్రమీల, సంధ్య ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్ : సమ్మెలో అంగన్‌వాడీలు..

జక్రాన్‌పల్లి : అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గత 13 రోజులుగా అంగ న్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు అంగ న్వాడి ఉద్యోగులు గత 13 రోజులుగా నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయాల, టీచర్ల సమస్యలన్నీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వందమందికిపైగా పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వర్ని : మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్ వాడీ ఉద్యోగులు సమ్మె విరమించి విధుల్లో చేరకపోతే ప్రత్యామ్నాయ మార్గం చూస్తామని బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని, ఆమె మాటలను వెనక్కి తీసుకొని అంగన్‌వాడి ఉద్యోగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అంగన్‌వాడీ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆమె వాఖ్యాలను ఖండిస్తూ శనివారం మోస్రా మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, కరుణాదేవి మాట్లాడుతూ.. 13 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని, పైగా మహిళా మంత్రి మీడియా సాక్షిగా బెదిరించడం దారుణమన్నారు. మంత్రి దుష్ప్రచారం, అబద్ధపు మాటలు మానుకోవాలని హితవు పలికారు. మహిళా ఉద్యోగుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా బహిరంగంగా బెదిరించి, మహిళా సమాజాన్ని మంత్రి అవమానపరిచారని మండిపడ్డారు. ప్రభుత్వం యూనియన్ నాయకులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుప్రియ, ఎలిజబెత్ రాణి, మీనా, శ్రీలత, పద్మ, సత్తుబాయి, జయశ్రీ, బాలమణి, రూప, కళావతి తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్టీయూ నాయకులు తెలిపారు. బాల్కొండ మండల కేంద్రంలో గత 13 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్మికులకు, మధ్యాహ్న భోజనం కార్మికులకు శనివారం వారికి సంఘీభావం తెలిపారు.

బోధన్ టౌన్ : బోధన్ పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు అంగన్వాడి సమ్మె నేటికీ 13వ రోజుకు చేరింది. అందులో భాగంగా శనివారం అంగన్వాడీలందరూ ఒకరోజు నిరాహార దీక్ష చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జే. శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. ఈ వైఖరి సరికాదని వెంటనే కార్మికులను పిలిచి మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తండ్రి లాంటి కేసీఆర్‌కు బాధలు చెప్పుకోవాలన్నారు. 50వేల మంది అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే కెసిఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. 13 వేల వేతనం ఎవరికి సరిపోవడం లేదని వేతనాలు పెంచమంటే పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని కేసీఆర్ హామీ ఇచ్చిన మేరకు అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం గ్రాడ్యుటి ఇవ్వాలని చెబుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన ఎందుకు పెడుతున్నాయని ప్రశ్నించారు. అంగన్వాడీలవి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో జాప్యం చేయరాదని అన్నారు. కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మికులు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో టీచర్లు విక్టోరియా, అనీష్, రాణి, రేణుక, లావణ్య, సత్యగంగామని, కమల, పద్మ, శిరీష, అనురాధ, ప్రజ్ఞ, ఆయాలు కవిత, రేఖ, స్రవంతి, గీత, మీరాబాయి, అంజలి, గంగామణి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : మండల కేంద్రంలో అంగన్‌వాడీల నిరవధిక సమ్మె కొనసాగింది. నిరాహారదీక్షలో అంగన్వాడి ప్రధాన కార్యదర్శి బుస విజయ, మఠ్రి కల పూర్ణ, నర్సు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి మహిళలకు అంబేద్కరైట్ల మద్దతు

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని హాసకొత్తూర్ చౌరస్తా వద్ద గత 13 రోజులుగా సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ముంబై, జిల్లా, మండల అంబేడ్కరైట్ నేతలు మద్దతు తెలిపారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన నేతలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మెకు సంఘీ భావం ప్రకటించారు. ఈ సందర్భంగా ముంబై నుంచి విచ్చేసిన ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ నేత మూల్ నివాసి మాలజీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఉద్యోగ భద్రత పర్మినెంట్, సమాన హక్కులు, సమాన వేతనం లాంటివి అందజేశాయని, అంగన్వాడీ ఉద్యోగుల ఉద్యమం న్యాయబద్ధమైందని, ఐతే పోరాటాల రూపాల్ని వినూత్నంగా మార్చి మరింత ఉధృతం చేయాలని అంగన్వాడి మహిళలకి విజ్ఞప్తి చేశారు. తద్వారా ఉద్యోగుల విజయం తథ్యమని వెల్లడించారు. అంబేడ్కరైట్ జర్నలిస్ట్ గుర్రం నరేష్ మాట్లాడుతూ అంగన్వాడీల ఉద్యోగ భద్రతా పోరాటానికి తమ జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు నల్లా కైలాష్ మహారాజ్ మాట్లా డుతూ తమ పార్టీ అంగన్వాడీ ఉద్యోగుల ఉద్యమానికి అన్ని విధాలా, అన్ని వేళల్లో సహకరిస్తుందని హామీనిచ్చారు. కార్యక్ర మంలో జర్నలిస్ట్ సమ్రాట్ అశోక్, అంగుళి మాలజీ, ఉమేష్ మహారాజ్, మేకల క్రాంతి, పాలెం కవిరాజా, ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు మేకల యమున, చిలువేరు బాలమణి, మంజుల రాణి, మారుపాక పద్మ, పెదంబులు లావణ్య, మేకల అంజని దేవి, కత్తెరపాక శోభ, చింత సువర్ణ పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..



బోధన్‌లో..

క్యాన్సర్ వ్యాధిపై వైద్యశిబిరం



వైద్యశిబిరానికి హాజరైన మహిళలు

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ మహిళా విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఎంఎంజే క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ధర్పల్లి సత్యసాయి సదన్‌లో శనివారం విజయవంతంగా జరిగింది. వైద్య శిబిరంలో సుమారు 150 మందికి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ విభాగం ఇంచార్జి భాస్కరరావు, జిల్లా సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామ సేవ మహా యజ్ఞం ఇన్చార్జి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా విభాగం ఇంచార్జి పుష్పలత, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు చిలుక శంకర్, నల్ల చిన్నయ్య, బండి గంగాధర్, వాల్గోట్ గంగాధర్, మోతే రాజన్న, మహిళా విభాగం జిల్లా యూత్ ఇన్చార్జి వినీత, జ్యోతి, మోతె రాజమణి, నవనీత, మంతెనలక్ష్మి, చిలుక రాజమణి, కర్క నర్సవ్వ పాల్గొన్నారు.

లిల్లీపుట్ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



పేరెంట్స్ డేలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే ను శనివారం నిర్వహించారు. వారికి ఇష్టమైన నానమ్మ తాతయ్య అమ్మమ్మ తాతయ్యలా రెడీ అయి వచ్చి అందరినీ అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. గ్రాండ్ పేరెంట్స్ పాత్ర కుటుంబంలో చాలా కీలకమైనదని అది విశేషమైనదని వివరించారు. చిన్నారులకు ఇంటిదగ్గర తాతయ్య వాళ్ళు నీతి కథలు నైతిక విలువలను చెప్పాలని ముఖ్యంగా భోజన సమయంలో అందరూ ఒకే దగ్గర కూర్చొని తినడం వల్ల చిన్నారుల ఎంతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించవచ్చని ఆయన పేర్కొన్నారు. తదుపరి వచ్చిన దాని పేరెంట్స్ అందరిని వారి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో పోషణ మాసం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపాలిటీ పరిధిలోని రామ్‌నగర్ సిఆర్‌సి బిల్డింగ్‌లో పోషన్ మహా కార్యక్రమం మెప్మా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ వినీత పవన్ హాజరయ్యారు. ఇందులో భాగంగా హిమోగ్లోబిన్ టెస్టులు చేశారు. పోషకాహార ప్రదర్శన నిర్వహించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కి విజయ్ విద్యార్థి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

స్టూడెంట్స్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) నిజామాబాద్ ఆధ్వర్యంలో కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం జిల్లాస్థాయి అథ్లెటిక్ టోర్నమెంట్లో విజయ్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతోన్న విద్యార్థి బి.సుశాంత్ అండర్-17 బాలుర విభాగంలో 1500, 3000 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని, కాంస్య పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్అమృతలత బి.సుషాంత్‌ను అభినందించారు.

ఇత్వార్‌పేట్ మైనార్టీ కమిటీ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలం ఇత్వార్‌పేట్ గ్రామానికి చెందిన జామా మస్జిద్ మైనారిటీ కమిటీ నుంచి 55 కుటుంబాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ఉంటామని శనివారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఏకగ్రీవ తీర్మాణ కాపీలను బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు. సీఎం కేసీఆర్ జనరంజక పాలన, మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చేశారని, అందుకు ప్రతిఫలంగా అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రశాంత్ రెడ్డికి ఓటు వేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతకుల సాయమ్మ-జువ్వన్న, గ్రామశాఖ అధ్యక్షుడు ఎనుగందుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ పస్తం చిన్న రాజన్న, మాజీ సర్పంచ్ చెన్న లింగన్న, పార్టీ సీనియర్ నాయకులు దొన్కంటి రాజేశ్వర్, సంఘ సభ్యులు సయ్యద్ గౌస్, సయ్యద్ షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రానికి చెందిన ఘంటే శంకర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందడంతో ఆసుపత్రి ఖర్చులకు ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సహకారంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లక్ష రూపాయల ఎల్ఓసీ మంజూరి చేశారు. శనివారం సాలూర గ్రామ పంచాయతీ వద్ద మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్, సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు బుయ్యన్, సురేష్, ఎల్మ దత్తు, సరిడే నడ్పి సాయిలు, వెంకట్ పటేల్, ఇక్తేపు గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగలు చేసుకోవాలి

- ఏసిపి కిరణ్ కుమార్

నవతెలంగాణ-రెంజల్

ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి, ఈద్ మూలాడ్ హి నబి పండగలు ఒకేసారి రావడంతో హిందూ ముస్లిం సోదరులు ఐకమత్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని సాటాపూర్ రైతు వేదికలో మండలంలోని ప్రజాప్రతినిధులు హిందూ ముస్లిం సోదరుల సమక్షంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన శోభాయాత్రలో ఎలాంటి అల్లర్లు జరగకుండా సంయమనం పాటించాలని ఆయన కోరారు. ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలన్నారు. నిమజ్జన సమయంలో భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపై గుంతలు ఉన్నట్లయితే స్థానిక గ్రామపంచాయతీ అధికారులు వాటిని పూడ్చివేసి సహకరించాలన్నారు. యువత భక్తి కీర్తనలతో శోభా యాత్రలో పాల్గొనాలి తప్ప డీజేలు వాడకూడదని ఆయన పేర్కొన్నారు. నిమజ్జన సమయంలో కానీ శోభాయాత్రలో కానీ అల్లరి మూకలు అదుపులోకి తీసుకొని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యుత్తు అధికారులు సిబ్బంది నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట బోధన్ రూరల్ సిఐ శ్రీనివాస్‌రాజ్, రెంజల్ ఎస్సై ఉదయ్ కుమార్, ట్రాన్స్‌కో ఏఈ రాజలింగం, మండలంలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గణేష్ మండపాల ప్రతినిధులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

గణేష్ మండపాల విద్యుత్ చార్జీలు చెల్లించిన కౌన్సిలర్

- పలుచోట్ల అన్నదానాలు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి 9 వార్డ్ కౌన్సిలర్ కవిత కాశీరాం గణేష్ మండపాలకు చెందిన విద్యుత్ చార్జీలు శనివారం చెల్లించినారు. ఐదువేల డీడీలు చెల్లించడం పట్ల వారి సేవ దృక్పథానికి స్థానికులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు రాజేందర్ ,ఖలీద్, యాదగిరి స్థానికులు పాల్గొన్నారు.



డీడీలు చెల్లిస్తున్న కౌన్సిలర్

పలుచోట్ల అన్నదానాలు...

పట్టణములోని 2 వ వార్డు పరిధిలోని హనుమాన్ మందిర ఆవరణలో హనుమాన్ మందిర అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది సంగీత ఖాందేశ్ మందిర అభివృద్ధి కమిటీ పెద్దలతో కలిసి పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించినారు.. 25వ వార్డు కౌన్సిలర్ అల్జాపూర్ రేవతి గంగా మోహన్ ఆధ్వర్యంలో మామిడిపల్లి వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, అల్జాపూర్ మహేందర్, పద్మశాలి సంఘం నాయకులు దాసరి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి వి డి సి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. మండలంలోని ఇస్స పెల్లి గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో త్వరలో ఆలూరు సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న తంబూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

ఇజ్రాయిల్‌లో భక్తిశ్రద్ధలతో గణేష్ వేడుకలు



గణేష్ వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

విదేశాలలో సైతం గణనాథుడు విశేష పూజలు అందుకుంటున్నాడు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వారు ఇజ్రాయిల్ దేశంలో శనివారం గణనాథునికి విశేష పూజలు నిర్వహించి, అన్నదానం సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మెరుగు మహేష్ , ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సోమరవి, దూడ రవి, శ్రీనివాస్, ఐలెన్, సతీష్, సాయికుమార్, సుమన్‌రెడ్డి, బాల్‌కిషన్, సాయిలు యాదవ్, నవీన్, బొంబాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు 4000 జీవన భృతి ఇవ్వాలి

- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ-బాల్కొండ

బీడీ కార్మికులకు 4000 జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శనివారం బాల్కొండ మండలంలోని వివిధ గ్రామాల బీడీ కార్మికులకు 4000 రూపాయల జీవన భృతి ఇవ్వాలని మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ నుంచి, ఎంపీడీఓ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి ఈ రెండు ఆఫీసుల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల దరఖాస్తులను ఎంపీడీవో, తహశీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ముత్తన్న, నాయకులు ఎండి నజీర్, తూర్పాటి శ్రీనివాస్, మనీషా, నవ్య, రవళి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నవీపేట్



మేడిపాటి ప్రకాష్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వినాయక మండపాలకు 50 కిలోల బియ్యం బస్తాలను మేడిపాటి ప్రకాష్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన్నేపల్లి గ్రామంలో ఆయన హాజరై అన్నదానం కోసం బియ్యం బస్తాలను పంపిణీ చేసి మాట్లాడుతూ వినాయకుడి ఉత్సవాలతో యువతలో ఐక్యతను పెంచుతూ ఆధ్యాత్మికం వైపు నడిపిస్తుందని అందుకు తన వంతు ప్రోత్సాహంగా అన్నదాన కార్యక్రమాలకు బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సరిన్, ప్రధాన కార్యదర్శులు ఆనంద్, రామకృష్ణ, రాజేందర్ గౌడ్, వివిధ మోర్చాల అధ్యక్షులు, గ్రామ కార్యదర్శిలు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

రెంజల్ మండల కేంద్రానికి 27 బస్తాల బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రెంజల్



మండల కేంద్రంలోని రెంజల్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు 27 బస్తాల బియ్యం బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమీర్ అందజేసినట్లు సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వాటిని అన్ని గణేష్ మండపాలకు సమానంగా పంపిణీ చేశారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అంజయ్య, సాయగౌడ్, అనిల్, సొసైటీ డైరెక్టర్ అగ్గ నారాయణ, ప్రభాకర్, ఎల్లప్ప, గంగాధర్ గణేష్ మండపాల యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలవి కల్లబొల్లి మాటలు

- ప్రజలు నమ్మి మోసపోవద్దు
- కోట్ల రూపాయలతో గ్రామాలను అభివృద్ధి చేశాం..
- ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- డబుల్ బెడ్ రూమ్‌ల పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి/మోపాల్/నిజామాబాద్ రూరల్



ఇండ్లు పరిశీలిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

ప్రతిపక్షాల కల్లబొల్లి మాటల మాయలో పడి మోసపోవద్దని, వారి మాటలు ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరని, దేశంలో ముందు చూపున్న ముఖ్యమంత్రి ఒక్క కెసిఆర్ మాత్రమేనని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఇందల్‌వాయి గ్రామంలో పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్‌లను రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ద్వారా ప్రారంభించాడని ముందస్తుగా శనివారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోట్ల రూపాయలు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేశామని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో ఇతర పార్టీల నాయకులు వచ్చి కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇస్తూ ప్రజలకు అయోమయానికి గురి చేస్తున్నారని అలాంటి వారి మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. ఇందల్‌వాయి గ్రామంలో 48 డబుల్ బెడ్ రూమ్‌లు 99శాతం పనులు పూర్తయ్యాయని, విద్యుత్ లైన్ మాత్రమే వేసేది ఉందని త్వరలోనే విద్యుత్ సరఫరా వస్తుందని, లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని ఈనెల చివరిలోపు లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు డబుల్ బెడ్రూంలో సర్టిఫికెట్లతో అందజేసి గృహప్రవేశం చేస్తామన్నారు. తిర్మన్‌పల్లి, ఇందల్‌వాయి, ఎల్లారెడ్డిపల్లి, అమ్మన్‌పల్లి, నల్లవెల్లి, సిర్నపల్లి, గన్నారం జాతీయ రహదారి44కు ఆనుకుని అగ్నిమాపక కేంద్రానికి పనులు పూర్తయిన చేసే పనులకు గాను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని కాంగ్రెస్, బిజెపి పార్టీల మోసపూరిత మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కార్యక్రమంలో ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఎంపీపీ బుసని అంజయ్య, ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, చింతల దాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలివేరి దాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, సర్పంచులు పాశం సత్తేవ్వ నర్సింలు, నరేష్, తేలు విజయ్‌కుమార్, ఎంపిటిసి బాబురావు, పులి శ్రీనివాస్, పులిసాగర్, తహసిల్దార్ వెంకట్రావు, ఎంపీడీవో రాములు నాయక్, పాశం కుమార్, ఉపసర్పంచ్ రాజేందర్, అరటి రఘు, అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొసిడింగ్ పత్రాలు పంపిణీ..

మోపాల్ : మండల కేంద్రానికి మహిళా సమాఖ్య బిల్డింగ్ నిర్మాణం కొరకు 20 లక్షల ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. ఎన్నో రోజుల నుండి మహిళా సమాఖ్య బిల్డింగ్ కోసం డ్వాక్రా సంఘాలు కూడా ఆశగా ఎదురు చూస్తున్న సందర్భంగా శనివారం సర్పంచ్ కేతన్ రవి, ఏపిఎం మోహన్‌కు ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్టీసీ చైర్మన్ అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి కమలా నరేష్, ఎంపీపీ లతా కన్నీరం, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరావు, ముత్యంరెడ్డి, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలు సందర్శన..

నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఆర్యనగర్, బోర్గం ప్రాంతాల్లో పలు వినాయక మండపాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సందర్శించారు. ఆయనతోపాటు నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్, మల్లాపూర్ ఉపసర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 142ను రద్దు చేయాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం పిలుపు మేరకు జీవో నెంబర్ 142ను రద్దు చేయాలని నిజామాబాద్ జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్ష కొప్పు పార్థ సారధి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు అలుక కిషన్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శన్‌కు, నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పోశెట్టి, చింతల శ్రావణ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్యాణి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు బియ్యం వితరణ



బియ్యం వితరణ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పియుసి చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గణేష్ మండపాల నిర్వాహకులకు నియోజకవర్గంలోని అన్నదానం కొరకు బియ్యం బస్తాలను వితరణ చేస్తున్నారు. మండలంలోని పిప్రి గ్రామంలో శనివారం రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యం వితరణ చేయడం పట్ల గ్రామ ఉప సర్పంచ్ ఆశాపురం దేవి శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్‌రెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

రాయల్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాయల్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ బ్లడ్ సెంటర్ తలసేమియా చిల్డ్రన్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే రక్తదానం ఎంతోమందికి ప్రాణాన్ని ఇస్తుందన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, తరచూ రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. రక్తదానం చేసే విషయంలో ఎలాంటి అపోహలకు లోనుకావద్దని సూచించారు. గ్రామంలోని యువకులు పెద్ద మొత్తంలో రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని ఇచ్చారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన ప్రాణదాతలకు రాయల్స్ యూత్ క్లబ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సక్కారం అశోక్, శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, రాయల్స్‌యూత్ క్లబ్ సభ్యులు బ్లడ్ సెంటర్ పిఆర్ఓ ఖురేషి, మేనేజింగ్ డైరెక్టర్ బట్టు భరద్వాజ్, టెక్నీషన్ సతీష్, రితిన్, తేజ, బిఆర్ఎస్ నాయకులు బైకాని మహేష్, బందేల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

- శిక్షణ తరగతుల్లో కలెక్టర్, పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న కలెక్టర్, సీపీ

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ సూచించారు. సమీప భవిష్యత్తులో జరుగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం ఎన్నికల సెక్టోరల్ అధికారులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధుల గురించి తెలియజేస్తూ రూపొందించిన హ్యాండ్ బుక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నెలకొన్న పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తేవాలని సెక్టోరల్ అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. తాజా స్థితిగతులలో పాటు, గత ఎన్నికల్లో చోటుచేసుకున్న సంఘటనలు, వివిధ అంశాల ప్రాతిపదికన సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వచ్చే నెల అక్టోబర్ 07 తేదీలోపు పూర్తి వివరాలతో ప్రాథమిక నివేదికను రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మీదట మూడు రోజుల్లోపు తుది నివేదికను అందించాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకోకుండా నిలువరించే వారిని, అలాగే ఓటర్లను ప్రభావితం చేసే వారిపై నిఘా పెట్టి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు. అలాంటి పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక జాబితాలో చేరిస్తే, పోలీసుల సహాయంతో జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేసేలా నగదు, మద్యం, మత్తు పదార్థాలు, ఇతర సామాగ్రిని పంపిణీ చేసే అవకాశాలు ఉన్నందున, కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రాంతాలను సందర్శిస్తూ, స్థానికులతో క్రమం తప్పకుండా భేటీలు నిర్వహించడం ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవచ్చని సూచించారు. కీలకమైన ఎన్నికల నిర్వహణ విధుల్లో నిమగ్నమై ఉన్నందున అత్యవసరమైతే తప్ప సెలవులు తీసుకోకూడదని, ఒకవేళ సెలవుపై వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా రిటర్నింగ్ అధికారికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేలా గట్టి పోలీస్ బందోబస్తుతో భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు సిబ్బంది, సాయుధ బలగాలను మోహరిస్తామని అన్నారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజా, ఆర్డీఓలు, ఏ.ఆర్.ఈ.ఓలు, సెక్టోరల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సరిహద్దు ప్రాంతాలలో ఉమ్మడి తనిఖీలు..

ఎన్నికల సందర్భంగా జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలలో ఉమ్మడి తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. పోలీస్ కమిషనర్‌తో కలిసి సంబంధిత శాఖల జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దులతో పాటు, అంతర్ జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ, ఫారెస్ట్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఉమ్మడి తనిఖీలు జరపాలని నిర్ణయించారు. ఏయే ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే దానిపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. అలాగే గత 2018 ఎన్నికలు మొదలుకుని ఇప్పటివరకు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డ అక్రమ మద్యం, నగదు, గంజాయి వంటి మత్తు పదార్థాలు తదితర వాటి వివరాల ఆధారంగా అలాంటి ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు నిజామాబాద్

- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్



గణేష్ మండలి వద్ద ఎమ్మెల్యే

అభివృద్ధికి మారుపేరు నిజామాబాద్ జిల్లా అని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 సంవత్సరాలలో జరిగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తెలియజేశారు. శనివారం నగరంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 19వ డివిజన్ గంగస్థాన్-1లో కోటి 50 లక్షల రూపాయలతో రోడ్లు, డ్రైనేజి కల్వర్టుల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. 42వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కోటి 50లక్షలతో రోడ్లు, డ్రైనేజి, కల్వర్టుల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. 27వ డివిజన్ వర్ని రోడ్డులో కోటి రూ.లతో రోడ్లు, డ్రైనేజి, కల్వర్టుల నిర్మాణానికి భూమిచేసి పనులను ప్రారంభించారు. 50వ డివిజన్ శివాజీనగర్‌లో కోటితో రోడ్లు,డ్రైనేజి, కల్వర్టుల నిర్మాణానికి భూమి చేసి పనులను ప్రారంభించారు. వర్ని చౌరస్తాలో భక్త గణేష్ మండలిని సందర్శించి పూజలు నిర్వహించారు. వాల్మీకి గణేష్ మండలిని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిగాల మాట్లాడుతూ.. 9 సంవత్సరాల కాలంలో నిజామాబాద్ రూపురేఖలు మార్చామని తెలిపారు. మౌళిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ ప్రతి డివిజన్‌లో రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. మంచినీటి కోసం ప్రత్యేక ఫీడర్ నిర్మాణం చేసి ప్రతి రోజు మంచి నీరు అందిస్తున్నామన్నారు. నిజామాబాద్‌కు నలుదిక్కులా సెంటర్ మీడియా న్‌లు, అందమైన మొక్కలను ఏర్పాటు చేసామని తెలిపారు. ఖాళీ స్థలాల్లో పార్కులు నిర్మించి ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, బి.ఆర్.ఎస్ నాయకులు జగత్‌రెడ్డి, గంగామని, శంకర్, రాజేందర్, స్థానిక నాయకులు మీసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-బోధన్/జక్రాన్‌పల్లి/

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం బోధన్, సాలూర మండలాల్లో నిర్వాహకులు వినాయక మండపాల వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఎరాజ్‌పల్లి గ్రామంలో జడ్పీటీసీ లక్ష్మీ అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ పంపిన రూ.20వేల విరాళాన్ని అందించారు. సాలూర మండల కేంద్రంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అల్లే లావణ్య, సొసైటీ చైర్మెన్ జనార్దన్, అల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో వినాయక మండలి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ఎంపీసీ విమల రాజు హాజరై భక్తులకు భోజనం వడ్డించారు. వినాయక మండలి వద్ద అన్నదాన కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు పురుషులు ప్రతి ఒక్కరూ తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-బోధన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ బోధన్ మండల నాయకులు ఉమా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జి.ఓ.ఎం.ఎస్.నెం.8 ప్రకారం వంట కార్మికులకు పెంచిన వేతనాలను 3000లు ఫిబ్రవరి నుండి ఏరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలని, పెండింగ్ బిల్లులు, పెండింగ్ వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని, వంట కార్మికుల అక్రమ తొలగింపులను ఆపాలని, కార్మికులకు నియమాకపత్రాలు అందించి గుర్తింపు కార్డులు అందజేయాలని, కొత్త మెనూ ప్రకారం వంట చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీసం వేతనం రోజుకు రూ.600 స్లాబ్ రేటు చెల్లించాలని అన్నారు. వంట కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు రూ.26,000లు చెల్లించాలని అన్నారు. ఈ సమ్మెకు సీపీఐఎంఎల్ నాయకులు మల్లేష్ సంఘీభావం తెలిపారు. ఈ నిరసనలో కార్మికులు రూప, నాగరాజు, దేవయ్య, ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లాలోని పంచాయత్‌రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లకు పేస్కేల్‌ను, గత 9సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ (గ్రామ, మండల స్థాయి)లకు పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో టెక్నికల్ వ్యవస్థలో గడిచిన 9 ఏండ్లుగా పనిచేస్తున్న 33 మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు పేస్కేలు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 1619 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ లేదా తత్సమాన హెూదా కల్పించాలని తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. దీంతో పాటు వీరికి కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులతో తమకు కూడా వర్తింపచేయాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కారం కాని యెడల సమ్మెకు వెళ్తామని అన్నారు. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ సంఘం సభ్యులు శివాజీ, సతీష్, ప్రశాంత్ కుమార్, రాజశేఖర్, నితీష్, శివకుమార్, శ్రీను, ఉమా, అనుషా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి వినతిపత్రాలు అందజేత



మంత్రికి వినతిపత్రాలు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలంలోని తొమ్మిది గ్రామాల కుల సంఘాల ప్రతినిధులు శుక్రవారం వేల్పూర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఆయా కుల సంఘాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాలు అందజేశారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి తెలిపారు. బాల్కొండ, కిసాన్‌నగర్, వన్నెల్ (బి), చిట్టాపూర్, నాగపూర్, జలాల్ పూర్, బస్సాపూర్, ఇత్వార్‌పేట్, శ్రీరాంపూర్ 9 గ్రామాల నుంచి వచ్చిన కుల సంఘాల ప్రతినిధులు వినతిపత్రాలను మంత్రి స్వీకరించారని తెలిపారు.

వినతిపత్రాలు అందజేసిన కుల సంఘాలు..

బాల్కొండ గ్రామ వడ్ల కమ్మరిసంఘం, మేర సంఘం, నాయీబ్రాహ్మణ సంఘం, నకాష్ సంఘం, కిసాన్‌నగర్ వడ్డెర సంఘం(కట్టె), వన్నెల్(బి) మన్న హెూలీ ఎస్సి సంఘం, ఆదివాసీ నాయకపోడు సంఘం, గౌడ సంఘం, నాగపూర్ మున్నూరుకాపు ఎంబరి చిన్న సంఘం, సరికెల వారి మున్నూరుకాపు సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, చిట్టాపూర్ ఎస్సి మాల (తలారి వారి సంఘం), ఎస్సి మాల (సాయం వారి సంఘం), గౌడ సంఘం, జలాల్‌పూర్ మున్నూరుకాపు సంఘం, గంగపుత్ర సంఘం, ఆదివాసీ నాయకపోడు సంఘం, గురుడికాపురెడ్డి సంఘం, బస్సాపూర్ యాదవ సంఘం, కౌడ వారి మున్నూరుకాపు సంఘం, శ్రీరాంపూర్ ఎస్సి మాల సంఘం, ఇత్వార్‌పేట్ పద్మశాలి సంఘం వారు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, జడ్పీటీసీ దాసరి లావణ్య-వెంకటేష్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యాసాగర్, ఎంపీటిసి సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.